## ఆవుడంలో వైద్య శిబిరం

- నమస్తే ఎఫెక్ట్

ఆవుడంలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

నెన్నెల, ఆగస్టు 26 : మండలంలోని ఆవుడం గ్రామంలో సోమవారం వైద్య బృందం శిబిరం ఏర్పాటు చేసింది. 'విజృంభిస్తున్న విషజ్వరాలు' అని 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి, మందులు అందించారు.

## మహ్మదాబాద్ వాసికి యోగా రత్న అవార్డు

జన్నారం, ఆగస్టు 26 : మండలంలోని మహ్మదాబాద్‌కు చెందిన యోగా గురువు దుర్గం వినోద్‌కుమార్‌కు యోగా రత్న అవార్డు లభించింది. హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని జ్యోతి క్లబ్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లా యోగాపోటీల్లో చురుకైన పాత్ర పోషించారు. కాగా, తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యదర్శి మనోహర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్‌జీటీ సంస్థ చైర్మన్ నాయిని ప్రసాద్‌నేత వినోద్‌కుమార్‌ను అభినందించారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్‌పై కేసు నమోదు

సీసీసీ నస్పూర్, ఆగస్టు 26 : బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల కౌన్సిలర్ బేర సత్యనారాయణపై సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలు చేశాడంటూ నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్కిళ్ల వేణు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గెల్లు మల్లేశ్, ధర్ని మధు, శ్రీపతి మల్లేశ్, బొద్దున రామ్మూర్తి, ఒడ్నాల రాజన్న, ఇరికిళ్ల పురుషోత్తం, మర్రి మొగిలి, కోడూరి విజయ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బేర సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుగుణాకర్ తెలిపారు.

## శాంతి భద్రతల రక్షణకు కృషిచేయాలి

నీల్వాయి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్

వేమనపల్లి, ఆగస్టు 26 : మండలంలో శాంతి భద్రతల రక్షణకు కృషిచేయాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని నీల్వాయి పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లోని ప్రజలకు సైబర్ మోసాలు, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ శ్యామ్ పటేల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ దవాఖాన వైద్యుడిపై ఫిర్యాదు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 26 : మాజీ కౌన్సిలర్ దాసరి లచ్చన్న మృతికి ఎయిమ్స్ దవాఖాన వైద్యుడు ఎగ్గెన శ్రీనివాస్ కారణమంటూ ఆయన కొడుకు తిరుపతి బాబు మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. గత నెల 30న దాసరి లచ్చన్నకు కాలు విరగడంతో ఎయిమ్స్ దవాఖానకు తీసుకెళ్లగా, వైద్యుడు ఆపరేషన్ చేయాలని చెప్పారని తెలిపాడు. దీంతో దవాఖానలో చేరినట్లు, వైద్యుడి నిర్లక్షంతోనే తన తండ్రి మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై పట్టణ సీఐ బన్సీలాల్‌ను వివరణ కోరగా, బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, RAJANI NAJMA BANU (Old Name) W/o. SALIM KABEERUDDIN RAJANI R/o. H.No.4-3-18/45/2, Opp. B.Ramulu Complex, Gunj Road, Adilabad. Is hereby declare that Change my Name as "RAJANI NAJAMA BANU" (New Name) Holding Passport No. M6117801, Dt. 10-02-2015 to 09-02-2025, Issued at Hyderabad, Hence Declared.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

ఖమ్మం: 91827 77671, 91827 77677

సీసీసీ నస్పూర్ : ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయులు

చెన్నూర్ రూరల్ : కృష్ణుడు, గోపికల వేషధారణలో అంగ్రాజ్‌పల్లి పాఠశాల విద్యార్థులు

కాగజ్‌నగర్ : కోలాటమాడుతున్న చిన్నారులు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సీసీసీ నస్పూర్/చెన్నూర్‌టౌన్/లక్షెట్టిపేట/మంచిర్యాల అర్బన్/నెన్నెల/వాంకిడి/సిర్పూర్(టీ)/కౌటాల/బెజ్జూర్/కాగజ్‌నగర్/దండేపల్లి/చెన్నూర్ రూరల్/భీమారం/మందమర్రి రూరల్/ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/రెబ్బెన, ఆగస్టు 26 : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటా తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలతో అలంకరించారు. ఆయా చోట్ల పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సీసీసీ నస్పూర్ గోదావరికాలనీ షిర్డీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల గీతామందిర్‌లో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం మురళీకృష్ణ భగవానుడికి పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం గావించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీసీసీ లిటిల్ రోబోస్ పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా, గోపిక, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లక్షెట్టిపేట పట్టణంలోని కృష్ణ వేణి పాఠశాలలో సుమారు 400 మంది చిన్నారులు గోపిక, కృష్ణుడి వేషధారణలో చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏసీసీ-3 అంగన్‌వాడీ కేంద్రంలో.., నెన్నెల మండల కేంద్రంలోని లోటస్ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. సిర్పూర్(టీ) మండలకేంద్రంలోని గోల్లవాడ కాలనీలో.., కౌటాల మండల కేంద్రంలోని రామాలయంలో.., బెజ్జూర్ మండల కేంద్రంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు యాదవ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. హాజీపూర్ మండలంలోని ఆలయాల వద్ద ఉట్టి కొట్టె కార్యక్రమాలు చేపట్టారు. పడ్డన్‌పల్లి పంచాయతీ పరిధి రాంపూర్ ఆవాస విద్యాలయంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూజలు చేశారు. కాగజ్‌నగర్‌లో, అలాగే శిశుమందిర్ విద్యాలయంలో.., చెన్నూర్ మండలంలోని అంగ్రాజ్‌పల్లిలోని వివేకానంద విద్యామందిర్ పాఠశాలలో కరస్పాండెంట్ మణికందన్, హెచ్ఎం పిట్టల రవీందర్ ఆధ్వర్యంలో.., భీమారంలో యాదవ కమిటీ హాల్ వద్ద యాదవ సంఘం నాయకులు వేడుకలు నిర్వహించి, కోలాటాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు చేపట్టారు. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో 24 గంటల భజన కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు నిరంతర భజన నిర్వహిస్తున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విజేతగా నిలిచిన అప్పపల్లి గ్రామస్తులకు బహుమతులు అందజేశారు. రెబ్బెన మండలంలోని గోలేటి శ్రీ కోదండ రామాలయంలో ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. గంగాపూర్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం నిర్వహించారు.

లక్షెట్టిపేట : నృత్యం చేస్తున్న చిన్నారులు

హాజీపూర్ : ఉట్టి కొడుతున్న చిన్ని కృష్ణులు

దండేపల్లి : వేషధారణలో చిన్నారులు

# బేషరతుగా రుణమాఫీ చేయాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 26 : కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీని బేషరతుగా అమలు చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. షరతులు లేకుండా చేస్తామని చెప్పి, ఇప్పుడు నిబంధనలు పెట్టి అర్హులకు రుణమాఫీ కాకుండా ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముల్కల్ల మల్లారెడ్డి, కొయ్యల ఏమాజీ, మున్నరాజా సిసోడియా, ఎనగందుల కృష్ణమూర్తి, రజనీశ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల (ఏసీసీ) : మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

### షరతుల్లేకుండా మాఫీ చేయాలి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 26 : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. హనుమకొండలో జరిగిన రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమావేశంలో వెల్లడించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట నిరసన, సెప్టెంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ, సమితి సభ్యులు పాల్గొన్నారు.

### రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం..

వాంకిడి, ఆగస్టు 26 : రుణమాఫీ విషయంలో కమిటీలు, దరఖాస్తుల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను మోసగిస్తున్నదని రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్(పీఏఎంసీ చైర్మన్) జబోరే పెంటు ఆరోపించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు.

### అర్జీలు స్వీకరించాలి..

జైనూర్, ఆగస్టు 26 : రుణమాఫీ కాని రైతుల కోసం గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి, అర్జీలు స్వీకరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సహాయ కార్యదర్శి మడావి గణపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కొన్ని గ్రామాలు మండల కేంద్రానికి దూరంగా ఉన్నాయని, అలాంటి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందుకు వ్యవసాయ శాఖ అధికారులు స్వయంగా వెళ్లి, గ్రామసభలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి కుమ్ర చిన్ను, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

హాజీపూర్, ఆగస్టు 26 : ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ జిల్లాకు వచ్చిన సందర్భంగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌పై ఎన్‌హెచ్-63లో భూములు కోల్పోతున్న బాధితులు ఫిర్యాదు చేశారు. ఎన్‌హెచ్-63లో దాదాపు 500 మంది రైతులు తమ భూములు కోల్పోవడంతో జీవనోపాధి పోతుందని పేర్కొన్నారు. 2023లో ఇచ్చిన బ్రౌన్ ఫీల్డ్ ప్రకారం రోడ్డు నిర్మించకుండా కొంత మంది కుట్రలతో ఓ మైనార్టీ కళాశాల కోసం బ్రౌన్ ఫీల్డ్‌ను, గ్రీన్ ఫీల్డ్‌గా మార్చారని ఆరోపించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపునకు గురై, సర్వం కోల్పోయిన రైతులను మరోసారి భూ నిర్వాసితులుగా మారుస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గతంలో ఇచ్చిన రెండు అలైన్‌మెంట్లను మార్చాడని, అతని చర్యల వల్ల రైతులు నష్టపోతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ.. రైతులకు బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతుల భూముల్లో నుంచి కుట్ర పూరితంగా రోడ్డు నిర్మిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సమస్యను కేంద్రంలోని పెద్దలకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హాజీపూర్, లక్షెట్టిపేట, మంచిర్యాల ఎన్‌హెచ్-63 బాధితులు ఉన్నారు.

## మందమర్రివాసికి పీహెచ్‌డీలో డాక్టరేట్



డాక్టరేట్ పొందిన శారదను సన్మానిస్తున్న కళాశాల బృందం

మందమర్రి, ఆగస్టు 26 : మందమర్రి మున్సిపాలిటీ పరిధి శ్రీపతి నగర్ కాలనీకి చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ గిర్నాటి శారద.. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తిచేసి, డాక్టరేట్ సాధించారు. గిర్నాటి వజ్రమ్మ-ఓదెలు దంపతుల కూతురు శారద.. స్థానికంగానే ఉన్నత విద్య పూర్తి చేశారు. అనంతరం మందమర్రిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్, శివాణి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ చదివారు. అనంతరం హైదరాబాద్‌లో 2008లో ఉస్మానియా యునివర్సిటీలో ఫిజిక్స్ విభాగంలో పీజీ పూర్తి చేసి, ఉద్యోగాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. 2012లో అప్పటి ప్రభుత్వం విడుదల చేసిన ఏపీపీఎస్‌సీ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించారు. అప్పటి నుంచి 2018 వరకు బెల్లంపల్లి బాలికల జూనియర్ కళాశాల, మంథని డిగ్రీ కళాశాల, చెన్నూర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశారు. అనంతరం 2022 నుంచి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా సేవలందిస్తున్నారు. భౌతికశాస్త్రంలో పట్టున్న ఆమె, 2017లో ఉస్మానియా యునివర్సిటీలో పీహెచ్‌డీలో చేరారు. డాక్టర్ శ్రీనివాస్ ప్రోత్సాహంతో 'ఎఫెక్ట్ ఆఫ్ రేర్‌ఎర్త్ డోపింగ్ ఆన్ స్ట్రక్చర్ ఆప్టికల్ మ్యాగ్నటిక్ అండ్ కోబాల్ట్ ఫెర్రైట్స్ మైక్రోవేవ్ డివైజెస్' అంశంపై రీసెర్చ్ చేశారు. 2023, అక్టోబర్‌లో తన థియరీని సడ్మిట్ చేయగా, 23న ఉస్మానియా యూనివర్సిటీ తన పరిశోధనను ఆమోదించి, డాక్టరేట్ ప్రధానం చేశారు. తన పరిశోధనకు సహకరించిన సూపర్‌వైజర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పీ సౌజన్య, డాక్టర్ శ్వేత, డాక్టర్ అరవింద్, తన కుటుంబ సభ్యులకు శారద కృతజ్ఞతలు తెలిపారు.

## యువత సన్మార్గంలో నడుచుకోవాలి

జైపూర్, ఆగస్టు 26 : యువత సన్మార్గంలో నడుచుకోవాలని ఇంపాక్ట్ క్లబ్ ఉత్తర తెలంగాణ రీజియన్ డైరెక్టర్ కుతాడి తిరుపతి సూచించారు. జైపూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 3, 4 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే మెగా ఇంపాక్ట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంబంధిత గోడప్రతులను విడుదల చేశారు. గూడ జనార్దన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, భాస్కర్, ఈగ సురేందర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## సమర్థవంతమైన విధులకు శిక్షణే కీలకం

సిర్పూర్(టీ), ఆగస్టు 26 : అటవీ అధికారుల సమర్థవంతమైన విధులకు శిక్షణ సమయం ఎంతో కీలకమని తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ బీ వెంకటేశ్వర్‌రావు అన్నారు. సిర్పూర్(టీ) అటవీ శాఖ రేంజ్ పరిధిలోని ఇటుకలపాడు అటవీ ప్రాంతంలో సోమవారం అస్సాం రాష్ట్రానికి చెందిన 40 మంది ట్రైనీ అటవీ రేంజ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ విధానాన్ని తెలుసుకున్నారు. అలాగే ఎఫ్‌డీవో అప్పలకొండ అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణ, టైగర్ కారిడార్, పులుల సంరక్షణపై వివరించారు. బెల్లంపల్లి ఎఫ్ఆర్వో పూర్ణచందర్‌రావు మొక్కలు నాటే విధానం, ప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై వివరించారు. అనంతరం శిక్షణ ఎఫ్ఆర్వోలతో అటవీ ప్రాంతంలో 300 మొక్కలను నాటించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు శ్రీధరచారి, ప్రవీణ్‌కుమార్, సెక్షన్ అధికారులు వోల్క మోహన్‌రావు, ప్రసాద్, బీట్ అధికారులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లూరులో వైద్యాధికారుల పర్యటన

కోటపల్లి, ఆగస్టు 26 : కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు పర్యటించారు. గ్రామంలో ఇంటింటా తిరిగి, 220 మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. జ్వరపీడితులను పరీక్షించిన కోటపల్లి వైద్యాధికారిణి అరుణశ్రీ, జ్వరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యదర్శి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు గుండేటి నాందేవ్, పుట్ట సత్యనారాయణ, లింగయ్య, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న పర్సు అప్పగింత

చెన్నూర్ టౌన్, ఆగస్టు 26 : చెన్నూర్‌లో డబ్బు, బంగారం పోగొట్టుకున్న మహిళకు పోలీసులు మూడురోజుల్లో రికవరీ చేసి, అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. చెన్నూర్ పట్టణంలోని రావి చెట్టు కోటపల్లి బస్టాప్ వద్ద ఇద్దరు మహిళలు ఆటో దిగి డ్రైవర్‌కు డబ్బు ఇచ్చే క్రమంలో వారి వద్ద ఉన్న పర్సు కింద పడిపోయింది. తర్వాత గమనించి, చెన్నూర్ పోలీసులను ఆశ్రయించారు. రూ.24 వేలు, బంగారు ఆభరణాలు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలించారు. వాటి ఆధారంగా హోంగార్డు ఖదీర్ చాకచక్యంగా వ్యవహరించి, బాధితులకు సోమవారం అప్పగించారు. అనంతరం హోంగార్డు ఖదీర్‌ను చెన్నూర్ పట్టణ సీఐ రవీందర్ అభినందించారు. పారితోషికం అందించారు.

## వేలాల మల్లన్నకు డీసీపీ పూజలు

జైపూర్, ఆగస్టు 26 : మండలంలోని వేలాల మల్లిఖార్జున స్వామిని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌తో కలిసి సోమవారం మంచిర్యాల డీసీపీ భాస్కర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గుట్టపై దొనలో గట్టు మల్లన్నను దర్శించుకొని పూజలు చేశారు. వేలాల గ్రామానికి వచ్చిన డీసీపీకి ఈవో రమేశ్, ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ మోహన్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

## 'ఎల్లంపల్లి'లో పెరుగుతున్న నీటి మట్టం

హాజీపూర్, ఆగస్టు 26 : ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 148 మీటర్లు కాగా, సోమవారం సాయంత్రానికి 147.13కు చేరుకున్నది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రసుతం 17.7581 గా నమోదైంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు 13,052 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరుతున్నది. హైదరాబాద్ తాగునీటి కోసం 331 క్యూ సెక్కులు, ఎన్టీపీసీకి 121 క్యూ సెక్కులు, నంది పంపుహౌస్ నుంచి 12,600 క్యూ సెక్కులు తరలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## లారీని వెనుక నుంచి ఢీకొట్టిన మరో లారీ

కాసిపేట, ఆగస్టు 26 : కాసిపేట మండలం దేవాపూర్ నుంచి సిమెంట్‌లోడ్‌తో సోమగూడెం వైపు రెండు లారీలు వెళ్తుండగా, కోమటిచేను సమీపంలో ముందు వాహనాన్ని వెనుక లారీ ఢీకొట్టింది. ఇద్దరు డ్రైవర్లకు స్వల్పగాయాలయ్యాయి. మద్యం తాగి వాహనం నడుపడం ద్వారానే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

## మరగాళ్ల సందడి

ఆదివాసీ గూడేల్లో మరగాళ్లతో చిన్నారులు

సిర్పూర్(యు), ఆగస్టు 26 : ఏజెన్సీ గ్రామాల్లో పిల్లల మరగాళ్ల సందడి కొనసాగుతున్నది. వెదురు బొంగులతో చేసిన మరగాళ్లపై నడుస్తూ సందడి చేస్తున్నారు. యేటా ఇలా ఆటలాడడం వారి ఆనవాయితీ. పొలాల పండుగను పురస్కరించుకొని నెల రోజుల పాటు కొనసాగించనున్నారు. పొలాల అమావాస్య మరుసటి రోజు నిర్వహించే బాడుగ పండగతో పొలిమేరలోని మర్ర చెట్టు వద్ద వాటిని వదిలేస్తారు.

## ఔట్‌సోర్సింగ్ టెండర్లు రద్దు చేయాలి

వాంకిడి, ఆగస్టు 26 : ఏజెన్సీ ఔట్‌సోర్సింగ్ టెండర్‌ను రద్దుచేయాలని బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఔట్ సోర్సింగ్ టెండర్లను యేటా సంబంధిత అధికారులు ఒక్కొక్కరి వద్ద రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు తీసుకొని పాత వారికే కట్టబెడుతున్నారని ఆరోపించారు. టెండర్లకు సంబంధించి పత్రికల్లో ప్రకటన కూడా ఇవ్వకుండా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇంత అవినీతి జరుగుతున్నా జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. విచారణ జరిపి, రీ టెండర్ నిర్వహించాలని కోరారు.

## మహిళ ఆత్మహత్య

జైనూర్, ఆగస్టు 26 : జైనూర్ మండల కేంద్రానికి చెందిన పల్లపు లక్ష్మి(41) ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆదివారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. లక్ష్మికి నలుగురు ముగ్గురు కొడుకులు, కూతురు ఉన్నారు. 2020లో అప్పు తెచ్చి బిడ్డకు పెళ్లి చేసింది. అది తీర్చే స్థోమత లేక ఆదివారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నది. సోమవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. లక్ష్మి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెతెపారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

దండేపల్లి, ఆగస్టు 26 : దండేపల్లి మండలం రెబ్బెన్‌పెల్లి జడ్పీ పాఠశాల 2006-07 పదో తరగతి విద్యార్థులు తమ ఔదార్యం చాటుకున్నారు. వారు చదువుకున్న సమయంలో పాఠశాలలో అటెండర్‌గా పనిచేసిన శనిగారపు రాజలింగు పక్షవాతంతో మంచాన పడ్డాడు. విషయం తెలుసుకున్న విద్యార్థులు రూ.6,200ను సోమవారం ఇంటికి వెళ్లి, అందజేశార